

భువనగిరి పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న యువకులు

# సీఎం కేసీఆర్‌తోనే యువతకు భవిష్యత్

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

భువనగిరి అర్బన్, నవంబర్ 16 : రాష్ట్రంలోని యువతకు ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే భవిష్యత్ ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని 6, 7వ వార్డులు హనుమాన్‌వాడ, సంజీవనగర్ కాలనీలకు చెందిన 200 మంది యువకులు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పట్టణంలో బైక్‌ర్యాలీని నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని 35వ వార్డుకు చెందిన 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. తెలంగాణ అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యపడిందన్నారు. భువనగిరి ప్రాంతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఐటీ కారిడార్‌ను మంజూరు చేశాడని, దీంతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. హనుమాన్‌వాడలో రూ.1.50కోట్లతో నూతనంగా దవాఖాన ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఎమ్మెల్యేగా పైళ్లను గెలిపిస్తే రానున్న రోజుల్లో భువనగిరిని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. కుంభం అనిల్ నీటిమీద బుడగలాంటివాడని, ఎప్పుడు, వస్తాడో ఎటు పోతాడో సరైన నిర్ణయం లేని వ్యక్తి అని అన్నారు. గ్రామాల్లో ఏటు చూసినా సంక్షేమ పథకాలు, అభివృద్ధే దర్శనమిస్తుందని, కాంగ్రెస్ ఊసేలేదన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి వెడల్పు, మినీ ట్యాంకుబండ్, సమీకృత మోడల్ మార్కెట్, మోడల్ రైతు బజార్, 17 ఎకరాల్లో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు, ఏరియా దవాఖానలో మెరుగైన వసతులతో పాటు ఈ ప్రాంతం మహానగరంగా అభివృద్ధి చేశాడని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో ఎలిమినేటి మహేందర్‌రెడ్డి, గొర్ల అఖిల్, రాఘవేందర్, అంబర్‌పేట్ శివ, లోకేష్, పొన్నాల సురేందర్‌తో పాటు 200 మంది ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ పట్టణాధ్యక్షుడు గోమారి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు తుమ్మల అనూరాధా పాండు, దిడ్డికాడి భగత్, యువజన విభాగం పట్టణాధ్యక్షుడు పెంట నితీశ్, నాయకులు జడల యశీల్‌గౌడ్, కుతాడి సురేశ్, వల్లపు విజయ్, దండబోయిన బాలరాజ్, నాగారం నరేశ్, హరీశ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

- జై గౌడ సంఘం అధ్యక్షుడు వట్టికోటి రామారావుగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న వట్టికోటి రామారావుగౌడ్

వలిగొండ, నవంబర్ 16 : కల్లు దుకాణాలను మూయించి గౌడన్నల కడుపుకొట్టిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని జై గౌడ సంఘం అధ్యక్షుడు వట్టికోటి రామారావుగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని సాయి గణేశ్ ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూతపడిన కల్లు దుకాణాలను తెరిపించి గౌడ కులానికి, గీత కార్మికులకు అండగా ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి గౌడ్‌లు పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో గీత కార్మికులకు రూ.5లక్షల బీమా, ఎక్సైజ్ సుంకం రద్దు చేయడంతోపాటు, వైన్స్‌ల వేలం పాటలో 15 శాతం గౌడ కులానికి రిజర్వేషన్ కల్పించి గౌడ కుల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్‌కి అండగా నిలిచి ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, ఎంపీటీసీ పల్సం రమేశ్, చెరుకు శివయ్య, సంఘం మండలాధ్యక్షుడు కాటేపల్లి వెంకులు, పబ్బు నర్సింహ, మాద శంకర్ గౌడ్, పబ్బు స్వామి, పబ్బు వెంకటరమణ, మునికుంట్ల అశోక్, కాసుల మధు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 16 : ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎవరైనా అక్రమంగా మద్యాన్ని అమ్మినా, తరలించినా కఠిన చర్యలు ఉంటాయని ఎక్సైజ్ ప్రొహిబీషనరీ సీఐ నాగిరెడ్డి తెలిపారు. గురువారం అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 18.65 లీటర్ల మద్యం, ఒక షిఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం, కారు విలువ రూ.3,11,675 ఉంటుందని సీఐ చెప్పారు.

# కాంగ్రెస్ చేసింది లేదు.. చేసేదీ లేదు

- ఆ పార్టీ నాయకులు అసమర్థులు
- 60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడేం చేస్తారు
- బీఆర్ఎస్‌తోనే మరింత ప్రగతి..
- బీబీనగర్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



జమీలాపేట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్, నవంబర్ 16 : అసమర్థ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కొత్తగా చేసేదేమీ లేదని, 60 ఎండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు కొత్తగా గెలిచి ఎట్ల చేస్తారని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని నెమరగొముల, రాయరావుపేట్, జమీలపేట్, జియాపల్లి, జియాపల్లితండా, మీదితండాలో కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జియాపల్లిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి అనుచరులు 20 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం జమీలాపేట్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలకు ఓట్లు అడిగే హక్కు లేదని, కాంగ్రెస్ 60 ఏండ్ల పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు మరోసారి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణితాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు జయమ్మావెంకటేశ్, ఆముదాల సుమతి, బొర్ర సంతోషరమేశ్, కొమ్మిడి ప్రేమలతాసుభాశ్‌రెడ్డి, వరిగంటి కుమార్, ఎంపీటీసీలు యర్కల విజయలక్ష్మిపాండురంగంగౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, నాయకులు గాదె నరేందర్‌రెడ్డి, మెట్టు మోహన్‌రెడ్డి, కురిమిండ్ల కృష్ణారెడ్డి, మన్నె బాలరాజు, సంకూరి నాగరాజు, కొలను దేవేందర్‌రెడ్డి, సంకూరి నాగరాజు, జక్కి నగేశ్, వంశి, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, పంజాల రమేశ్, చీర ఐలయ్య, సురకంటి సుధాకర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పాండుగౌడ్, సుమన్, ఆముదాల పాండుగౌడ్, ఎరుకల సుమన్‌గౌడ్, మద్దెసాని రమేశ్ యాదవ్, ఎండీ యూసుఫ్, ధరావత్ గోవింద్, రమావత్ రాజు పాల్గొన్నారు.



నెమరుగొమ్ములలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

# బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



వలిగొండ : సుంకిశాలలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి


భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 16 : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం గురువారం మండలంలోని నాగిరెడ్డిపల్లి, వడాయిగూడెం, బస్వాపురం, నమాత్‌పల్లి, బొల్లేపల్లి, సూరేపల్లి, ముస్త్యాలపల్లి, చీమలకొండూరు, తాజ్‌పూర్, అనంతారం, చందుపట్ల, గౌస్‌నగర్, తుక్కాపూర్, మన్నెవారిపంపు, హన్మాపురం, నందనం, ముత్తిరెడ్డిగూడెంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, మదర్ డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమాస రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అతికం లక్ష్మీనారాయణగౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్, వీరేశ్‌యాదవ్, ర్యాకల శ్రీనివాస్, నాగేంద్రబాబు, ప్రవీణ్‌గౌడ్, మధు, మహేశ్, పరమేశ్, పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని సుంకిశాలలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి, మొగిలిపాకలో మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్ముఖిలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, ఇంద్రియాలలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి ఓట్లు అభ్యర్థించారు.



తాజ్‌పూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల కుమార్తె మన్వితారెడ్డి



భూదాన్‌పోచంపల్లి : దేశ్‌ముఖిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి



భువనగిరి సిటీ : పట్టణంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



వలిగొండ : మొగిలిపాకలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు